

# దేవుని యొద్ద నుండి బహుమతి

జేన్-బురుండి

26 ఏళ్ల గర్భవతియైన జేన్ కు నిరంతరం తల తిరుగుతూ ఉండేది. ఆమె ఆకలి తగ్గుతూ ఉండేది. ఆమె బయటకు వెళ్ళినప్పుడు, గాలి ఆమె శరీరం గుండా వెళుతున్నట్లు అనిపించింది. అంతా బాధగా ఉండేది. తాను చనిపోతానని జేన్ అనుకుంది

బురుండి పట్టణం లోని ఒక ఆసుపత్రిలో ఆమెకు వరుసగా పరీక్షలు నిర్వహించారు కానీ ఆమె పరిస్థితిని వైద్యులు నిర్ధారించలేకపోయారు.

జేన్ మరిన్ని పరీక్షల కోసం మరొక ఆసుపత్రికి వెళ్ళింది, కానీ అక్కడి వైద్యులు కూడా సహాయం చేయలేకపోయారు.

ఆమె వైద్య చికిత్స కోసం చాలా డబ్బు ఖర్చు చేసింది, మరియు ఎలాంటి ఆశ లేనట్లు అనిపించింది. మరణం మాత్రమే ఉపశమనంగా అనిపించింది, కానీ జేన్ తన మొదటి బిడ్డకు జన్మనివ్వాలనుకుంది.

అప్పుడు ఎవరో ఆమెకు దేశంలోని వాయువ్య మూలలో ఉన్న సెవెంత్-డే ఎడ్వెంటిస్ట్ క్లినిక్ గురించి చెప్పారు. జేన్ బుగాండా డిస్పెన్సరీ అనే క్లినిక్కు వెళ్లింది. క్లినిక్ సిబ్బంది మొదటి పరీక్ష నిర్వహించి వెంటనే ఆమె పరిస్థితిని నిర్ధారించారు. జేన్, తన అనారోగ్యం పేరును గుర్తించలేదు, కానీ ఆమెకు ఇచ్చిన ద్రవ ఔషధాన్ని కృతజ్ఞతగా స్వీకరించింది.

సిబ్బంది సూచనలను అనుసరించి, ఆమె వారానికి మూడుసార్లు మందు తీసుకుంది. అది చాలా తీపిగా ఉంది.వారాలు గడిచేకొద్దీ, ఆమె నొప్పి మాయమై, ఆమె తన పాత స్వభావానికి తిరిగి వచ్చింది. ఆమె తదుపరి సందర్శన కోసం క్లినిక్కి తిరిగి వచ్చినప్పుడు, ఆమె పూర్తిగా ఆరోగ్యంగా ఉంది. జేన్ చాలా సంతోషంగా ఉంది! కొంతకాలం తర్వాత, ఆమె ఒక పాప జన్మించింది. ఆమె ఆ పాపకు" చానెల్" అని పేరు పెట్టింది.

కొంత కాలము గడిచిపోయింది, మరలా జేన్ అనారోగ్యానికి గురైంది. ఇప్పుడు ఎడ్వెంటిస్ట్ క్లినిక్ తనను నయం చేయడంలో విఫలమైందని మరియు ఆమె మునుపటి అనారోగ్యం తిరిగి వచ్చిందని ఆమె నిరాశ చెందింది. కాబట్టి, ఆమె మరో ఐదువేర్వేరు క్లినిక్లకు వెళ్ళింది, కానీ వాటిలో ఏవీ ఆమెకు సహాయం చేయలేకపోయాయి.

నిరాశతో, ఆమె బుగాండా ఎడ్వెంటిస్ట్ క్లినిక్ కు తిరిగి వచ్చింది. వైద్యుడు ఆమెకు కలిగిన కొత్త అనారోగ్యం, క్షయవ్యాధి అని నిర్ధారించాడు. ఆమెకు మందులు ఇచ్చారు. మరియు క్లినిక్ సిబ్బంది తననుతాను ఎలా సురక్షితంగా ఉంచుకోవాలో మరియు ఇతరులను ఎలా సురక్షితంగా ఉంచాలో తగిన సలహాలు ఇచ్చారు.

రోగ నిర్ధారణకు జేన్ కృతజ్ఞురాలిగా ఉంది మరియు తరువాత ఆమెకు పూర్తిగా స్వస్థత కలిగినప్పుడు సంతోషించింది. రెండు సంవత్సరాల వయస్సున్న తన కుమార్తె చానెల్ అనారోగ్యానికి గురైనప్పుడు, ఆమెను ఎక్కడికి తీసుకెళ్లాలో అనే సందేహం లేకుండా ఎడ్వెంటిస్ట్ క్లినిక్కు తీసుకెళ్లింది.

ఒక వైద్యుడు పరీక్షలు నిర్వహించి, ఆ అమ్మాయి అనారోగ్యాన్ని నిర్ధారించడానికి జేన్ గుర్తుపట్టని పేరును ఉపయోగించాడు. ఆ వైద్యుడు ప్రతి 10 రోజులకు ఒకసారి ఇంజెక్షన్ కోసం ఆ పాపను తీసుకురావాలని చెప్పాడు. జేన్ అలాగే చేసింది, మరియు చానెల్ ఆరోగ్యంగా ఉన్నట్లు ప్రకటించబడటానికి ముందు 18 ఇంజెక్షన్లు తీసుకుంది.

చికిత్స జరుగుచున్న సమయంలో, ఆమె కుమార్తెను చూడటానికి క్లినిక్ సిబ్బంది జేన్ గృహానికి వచ్చారు.వారు క్లినిక్‌లో మరియు ఆమె ఇంట్లో ఆమెతో కలిసి ప్రార్థించారు.

దేవుని పట్ల మరియు ఆమె చిన్న కుటుంబం పట్ల వారికున్న ప్రేమ జేన్ హృదయాన్ని తాకింది. ఆమె బాప్తిస్మం తీసుకొని సెవెంత్-డే ఎడ్వెంటిస్టులలో చేరాలని నిర్ణయించుకుంది. క్రీస్తు భూమిపై పరిచర్య చేసినప్పుడు ప్రజలను తన వైపుకు ఆకర్షించిన అదే పద్ధతి ద్వారా ఆమె క్రీస్తు వైపుకు ఆకర్షించబడింది. ఎలెన్ వైట్ ఇలా అంటున్నాడు, “క్రీస్తు పద్ధతి మాత్రమే ప్రజలను చేరుకోవడంలో

నిజమైన విజయాన్ని తీసుకురాగలదు. రక్షకుడు వారి మంచిని కోరుకునే వ్యక్తిగా ప్రజలను కలవడానికి వచ్చాడు. ఆయన వారి పట్ల సానుభూతి చూపాడు, వారి అవసరాలను తీర్చాడు మరియు వారి విశ్వాసాన్ని గెలుచుకున్నాడు. తరువాత ఆయన వారిని, 'నన్ను అనుసరించండి' అని ఆహ్వానించాడు. " (మినిస్ట్రీ అఫ్ హీలింగ్, పేజీ 73).

అనేక నెలలుగా, క్లినిక్ సిబ్బంది క్రీస్తు పద్ధతిని ఆచరించారు: జేన్ మరియు ఆమె కుమార్తెను సందర్శించడం, వారితో కలిసి ప్రార్థించడం, వారి అవసరాలను తీర్చడం మరియు వారి విశ్వాసాన్ని గెలుచుకోవడం. అప్పుడు జేన్ యేసును అనుసరించాలని నిర్ణయించుకుంది.

నేడు, జేన్‌కు 40 సంవత్సరాలు మరియు నమ్మకమైన సెవెంత్-డే ఎడ్వెంటిస్ట్. 10 ఏళ్ల చానెల్ ప్రతి వారం తన తల్లితో సబ్బాతు బడికి వెళ్లడం ఆనందిస్తుంది. వారికి, బుగాండా డిస్పెన్సరీ దేవుడు ఇచ్చిన విలువైన బహుమతి.

"క్లినిక్‌లో నన్ను ఎలా చూసుకున్నారో మరియు వారు నాకు చూపించిన ప్రేమను బట్టి వారు దేవుని సేవకులని నేను చెప్పగలను" అని జేన్ చెప్పింది. "నేను ఇంట్లో ఉన్నప్పుడు కూడా, వారు నన్ను సందర్శించి నా కోసం ప్రార్థిస్తారు."

ఈ త్రిమాసంలో , గొప్ప వైద్యుడు అయిన యేసుక్రీస్తు స్వస్థపరిచే చేతులుగా పనిచేసే బుగాండా డిస్పెన్సరీ పరిచర్యను విస్తరించడంలో మీరు సహాయం చేయవచ్చు. బురుండిలోని ఎడ్వెంటిజం ప్రారంభమైన స్థలంలో ఉన్న ఈ క్లినిక్, ఈ త్రిమాసంయొక్క 13వ సబ్బాతు కానుకలను ఉపయోగించి ప్రస్తుతమున్న భవనాన్ని పునరుద్ధరించనున్నది, ఇది 1983లో నిర్మించబడింది. ఈ నిధులు కొత్తగా పురుషులకు మరియు స్త్రీలకు వార్డులు, సింగిల్ పేషెంట్ గదులు, కొత్త కన్సల్టేషన్ గది, రిసెప్షన్ ఏరియా, ప్రయోగశాల మరియు బాత్రూమ్లతో క్లినిక్కు విస్తరించడంలో సహాయపడతాయి. ఈ ముఖ్యమైన ప్రాజెక్టుకు ధారాళంగా మీరు కానుకలు సమర్పించినందులకై మీకు కృతజ్ఞతలు.